BHARATH SAMACHAR DIGITAL

10, నవంబర్ 2026, మంగళవారం భారత్ సమాచార్

శివాయిపల్లిలో భూభారతి ఏ సర్వే ప్రారంభం





భారత్ సమాచార్, మెదక్ జిల్లా: భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూముల రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా రామాయంపేట మండలం శివాయిపల్లి గ్రామంలో భూముల ఏ సర్వే ప్రారంభమైంది. మంగళవారం గ్రామంలో తహసీల్దార్ రజనీకుమారి అధ్వర్యంలో క్యాడర్ స్టైల్ ఏ సర్వే పనులకు శ్రీకారం చుట్టారు.



ఈ సందర్భంగా తహసీల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ.. గ్రామంలోని భూముల హద్దులు, విస్తీర్ణం, భూ రికార్డుల్లో నమోదైన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయనున్నట్లు తెలిపారు. రికార్డుల్లో ఉన్న వివరాలకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూముల పరిస్థితికి మధ్య ఏమైనా తేడాలు ఉంటే వాటిని గుర్తించేందుకు ఈ ఏ సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు.



భూములకు సంబంధించిన హద్దుల వివాదాలు, విస్తీర్ణంలో తేడాలు, రికార్డుల సమస్యలతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడంలో ఏ సర్వే కీలకంగా మారుతుందని తెలిపారు. భూముల వాస్తవ పరిస్థితులను

పరిశీలించి వివరాలను నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా స్పష్టమైన రికార్డులు అందుబాటులోకి వస్తాయని వివరించారు.



భూభారతి కార్యక్రమం ద్వారా భూ రికార్డులను మరింత పారదర్శకంగా మార్చి, భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శివాయిపల్లిలో ప్రారంభమైన ఈ సర్వే ప్రక్రియ భూ యజమానులకు ఉపయోగపడుతుందని, భూములకు సంబంధించిన వివరాల నమోదు ప్రక్రియలో క్షేత్రస్థాయి పరిశీలనకు ప్రాధాన్యం ఉంటుందని తహసీల్దార్ రజనీకుమారి వెల్లడించారు.

© 2026 Bharath Samachar